

6

**ధర్మసాగర్ నక్కల తూముకు మోక్షం దక్కేనా?**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 3 సంచిక -74 బుధవారం19 ఆగస్టు 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు**

**హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ**

**2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం**

**బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు**

**ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం**



**హైదరాబాద్,ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మిగతా 2లో.

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

**క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం**

**పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం**

**2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం**

**హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి**




**హైదరాబాద్,ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. మిగతా 2లో.

# 24 గంటల్లోనే 34 రిజిస్ట్రేషన్లు

**నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం**

**ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం**

**తప్పును సరిదిద్దుకుంటున్నాం**

**మీడియాతో మంత్రి పొంగులేని వివరణ**



**హైదరాబాద్,ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా 2లో.

# స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లు

**రాష్ట్రంలో 28 జిల్లా పరిషత్‌ల ఏర్పాటు, మేయర్లు, ఛైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు**

**బీసీ రిజర్వేషన్లు తగ్గించి గత ప్రభుత్వం ద్రోహం చేసిందన్న ముఖ్యమంత్రి**

**పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు బీసీలకు అండగా ఉంటామని స్పష్టీకరణ**

**అమరావతి, ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
"పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ



మిగతా 2లో.



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల , దళవాయి రమ

**అభ్యర్థుల ఎంపికకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్**

**ఆమోదం కోసం గవర్నర్ వద్దకు చేరిన దస్త్రం**

**సీనియారిటీకి, పార్టీ సేవకు గుర్తింపునిచ్చిన టీడీపీ అధిష్ఠానం**

**గత ఎమ్మెల్సీల పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలు**

**అమరావతి, ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులను ఖరారు చేసింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత వర్ల రామయ్య, అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళా నేత దళవాయి రమాదేవిలను శాసనమండలికి నామినేట్ చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు సిఫార్సులతో కూడిన దస్త్రాన్ని ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపింది. మిగతా 2లో.

# అధికారంలోకి వస్తే పేదలకు ఎకరం భూమి

**టిఆర్ఎస్ భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ**

**పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం**

**టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని మిగతా 2లో.




# మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

**రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్ రావు మండిపాటు**

**పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య**

**కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు**



2లో.

# మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

**: విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు**



2లో.

# స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లు

**మొదటిపేజీ తరువాయి**

కేబినెట్ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని సీఎం ప్రకటించగానే సభ "జయహో బీసీ" నినాదాలతో దద్దరిల్లింది. ఈ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించుకుందని ఆయన అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, బీసీ రిజర్వేషన్ల కోసమే ప్రత్యేకంగా కేబినెట్ సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లను బీసీలకు వర్తింపజేయనున్నట్టు ప్రకటించారు.

ఉమ్మడి రాష్ట్రంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టం స్ఫూర్తితో, నిబంధనలకు లోబడే ఈ పెంపును అమలు చేస్తున్నామని వివరించారు. 1995, 2001, 2006, 2013 సంవత్సరాల్లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని ఆయన సభకు గుర్తుచేశారు. ఈ 34 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని ఆయన కోరారు.స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని చంద్రబాబు పునరుద్ఘాటించారు. 1984లో ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, 73, 74వ రాజ్యాంగ సవరణల స్ఫూర్తితో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'యాక్ట్ ఆఫ్ 5' కింద దాన్ని 34 శాతానికి పెంచామని తెలిపారు.

తమ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేయడం వల్లే ఎర్రన్నాయుడు, కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, దేవేందర్ గౌడ్, అయ్యన్నపాత్రుడు వంటి లెజెండరీ నాయకులు బీసీ వర్గాల నుంచి ఎదిగారని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ ప్రోత్సాహం అందిస్తే ఎంపీటీసీ స్థాయి నేత కూడా ఎంపీగా ఎదగొచ్చని, కర్నూలు జిల్లాకు చెందిన బస్తిపాటి నాగరాజును ఎంపీగా గెలిపించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలను కూడా సీఎం ప్రకటించారు. సుస్థిర పాలన కోసం పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికను మళ్లీ ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహిస్తామని వెల్లడించారు. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం 13గా ఉన్న జిల్లా ప్రజా పరిషత్‌ల సంఖ్యను 28కి పెంచుతున్నట్లు తెలిపారు. 16వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.2,300 కోట్ల గ్రామీణ, రూ.1,562 కోట్ల పట్టణ గ్రాంట్లు పొందాలంటే స్థానిక ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ వృత్తులకు బీసీలే వెన్నెముక అని సీఎం కొనియాడారు. వారి నైపుణ్యానికి సాంకేతికతను జోడించి ప్రపంచానికి పరిచయం చేస్తామన్నారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య అందిస్తామని, విద్య, ఉపాధి, నైపుణ్యం ద్వారా వారిని ఉన్నత స్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని, అవకాశం రాక వెనుకబడినవారని, వారికి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ చారిత్రక ప్రకటన అనంతరం బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారంలోకి వస్తే పేదలకు ఎకరం భూమి

**మొదటిపేజీ తరువాయి**

భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చుని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం అటవికా న్యాయమని విమర్శించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఒక రకమైన చర్యలు.. లో క్లాస్ మాట్లాడితే మరో రకమైన చర్యలు తీసుకుంటారా ఇదేనా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రేవంత్ రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి భూమి అంటే కమర్షియల్ ట్రాన్సాక్షన్‌గా మారిపోయిందని

ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో కూడా మూడు వేల ఎకరాల భూమిని పేదలకు ఇచ్చిందని.. ఆ తర్వాత ఆపేసిందని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న, అన్యాక్రాంతమైన భూములను సేకరించి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వడం సాధ్యమేనని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి – పదేపదే గతంలో జరిగిన విషయాలనే ప్రస్తావిస్తూ.. చేయాల్సిన పనులను పక్కన పెట్టకూడదని కవిత పేర్కొన్నారు.

# మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

## : విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు



**విశాఖపట్నం ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆవిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్టార్టప్‌ల ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర పార్టీ ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం



**మొదటిపేజీ తరువాయి**

మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల , దళవాయి రమ

**మొదటిపేజీ తరువాయి**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న పండుల రవీంద్రబాబు, జాకియా ఖానమ్‌ల పదవీకాలం ముగియడంతో ఈ రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికార టీడీపీ, పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న ఇద్దరు నేతలకు అవకాశం కల్పించింది. దళిత వర్గానికి చెందిన వర్ల రామయ్య పార్టీలో కీలక నేతగా, గతంలో ఆర్టీసీ ఛైర్మన్‌గా పనిచేశారు. పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2009లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి ఆయన పోటీ చేశారు.

మరోవైపు, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవి బీసీ (వడ్డెర) సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. రెండు దశాబ్దాలుగా ఆమె పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఆమె కుటుంబం మొదటి నుంచి టీడీపీకి అండగా నిలుస్తోంది. 2021లో అనంతపురం కార్పొరేటర్‌గా పోటీ చేసిన రమాదేవి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారు.

సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళా నేతకు పదవులు ఇవ్వడం ద్వారా టీడీపీ అధిష్ఠానం స్పష్టమైన సందేశం పంపినట్టయింది. ప్రస్తుతం ఈ ఫైల్ గవర్నర్ పరిశీలనలో ఉండగా, ఆయన ఆమోదముద్ర వేయగానే వీరి నియామకం అధికారికంగా ఖరారు కానుంది.

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి**

పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవ డానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే విప్లవాత్మక పక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఎఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఎఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇ÷ఎ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, ÷ూఉ÷ు రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు ÷ుఉ-తిఖం÷ూ ద్వారా వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

# 24 గంటల్లోనే 34 రిజిస్ట్రేషన్లు

**మొదటిపేజీ తరువాయి**

24 గంటల్లోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు.

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే పక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడంతో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల పక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు.22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

**రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్ రావు మండిపాటు**

**పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య**

**కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు**

**ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు.

భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ూ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ూ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# ఆరుతడి పంటలతోనే రైతుకు భరోసా

## ఎల్‌నినో పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి

## ఏడీఏ ఆదిరెడ్డి, శాస్త్రవేత్త నర్సయ్య




**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 18: (జర్నలిస్ట్ వార్త)**వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని సమయంలోనూ రైతులు నష్టాలను అధిగమించాలంటే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని హనుమకొండ ఏడీఏ ఆదిరెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని స్పష్టం చేశారు.ధర్మసాగర్ రైతువేదికలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) హనుమకొండ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. అధిక నీటి అవసరం ఉన్న పంటలపై ఆధారపడకుండా ఆరుతడి పంటలను సాగు చేస్తే కనీస ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.తేమ తగ్గినా దిగుబడిపై ప్రభావం తగ్గాలిశాస్త్రవేత్త నర్సయ్య మాట్లాడుతూనానో ఎరువులను సూచించిన మోతాదులో, సరైన సమయంలో వినియోగిస్తే నేలలో తేమ తక్కువగా ఉన్నప్పటికీ మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. దీంతో పంట ఎదుగుదల, దిగుబడిపై ప్రతికూల ప్రభావాన్ని కొంతమేర తగ్గించవచ్చన్నారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని కోరారు.వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, ఆత్మ సభ్యుడు పులి సంపత్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**సంగెం/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం గ్రామ సర్పంచ్ నాళం వీరస్వామి, గౌరవ పెద్దమనిషి దుడ్డే చిరంజీవి, గౌడ సంఘం అధ్యక్షుడు మడత శీను, మొండ్రాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరికి యాకయ్య, గ్రామ సేవకులు కక్కెర్ల వీరస్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, కుల పెద్దలు దుడ్డే కుమారస్వామి, పురుషోత్తంరెడ్డి, కడుతూరి సంపత్ తదితరులు పాల్గొన్నారుద

# సంక్షేమ పథకాలను బంద్ చేస్తే ఊరుకోం



**వర్ధన్నపేట/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** సంక్షేమ పథకాలను నిలిపివేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ఎండగడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాలతో మంగళవారం వర్ధన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మండల, పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని అమలు చేయకుండా పేదలను మోసం చేసిందని ఆరోపించారు. హైకోర్టు పేరుతో పథకాన్ని పక్కన పెట్టడం సరికాదన్నారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీరన్న, భానోతు నవీన్, తిరుపతి సురేష్, సింగరబోయిన రాజశేఖర్, తుమ్మల శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, దుగ్యాల మాధవరావు, ఎండీ రహీం, వైస్ ఎంపీపీ నూనె బిక్షపతి, మాజీ సర్పంచ్ వేణు, పూజారి రఘు, రామన్న, గోర, సురేందర్, బొడ్డుపెల్లి శ్రీకాంత్, మధుసూదన్, బుచ్చిరెడ్డి, మహేందర్, మాలోత్ వెంకన్న, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం : సద్దాం హుస్సేన్



**వేలేరు/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):**అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ పిలుపునిచ్చారు. పాపన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.వేలేరులో ఘనంగా జయంతి వేడుకలువేలేరు మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం వీరన్న ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సద్దాం హుస్సేన్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.త్వరలో వేలేరులో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సద్దాం హుస్సేన్ తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌడల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, గౌడ సంఘం పెద్దలు సారా వెంకటేష్, చిరంజీవి, రవి సుమన్, సతీష్, రాజు, రమేష్, శ్రీను, ప్రభాకర్, రాజశేఖర్, నర్సయ్య, నారాయణ, వెంకటేష్, సలీం మాలిక్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎంపీఎస్ మహాసభలను జయప్రదం చేయాలి



**ఐనవోలు/ ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** ఆగస్టు 22 నుంచి 24 వరకు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం పరకాల మండల కార్యదర్శి గంగ్రకోట కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయినవోలు మండలం నాగారంలో జీఎంపీఎస్ జెండాను ఆవిష్కరించారు. పెంపకందారులకు ఉచిత వైద్యం, బీమా, మేత సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, అనిల్, రాజు, రాజయ్య, మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలతో రోడ్డు ఛిద్రం..

## క్వారీ ముందు ధర్నా



**వీణవంక/ ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):**
ఇసుక లారీల జోరుతో రహదారి ఛిద్రమై.ప్రజల ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. పోతిరెడ్డిపల్లి నుంచి వీణవంక మండల కేంద్రం, జిల్లా కేంద్రం కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మానేరు వాగు నుంచి ఇసుక క్వారీ యాజమాన్యం నిత్యం వందలాది లారీలతో ఇసుక తరలిస్తుండటంతోనే రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని గ్రామస్థులు ఆరోపించారు.

**ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?**

రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి కనీసం ద్విచక్రవాహనం కూడా సురక్షితంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రెండు రోజుల క్రితం ఓ కుటుంబం ఇద్దరు పిల్లలతో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుంతలో పడి తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. దీంతో గ్రామస్థుల్లో ఆగ్రహం తీవ్రస్థాయికి చేరింది.

**ముందు రోడ్డు. తర్వాత ఇసుక రవాణా**

క్వారీ యాజమాన్యం తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చిన తర్వాతే ఇసుక రవాణా కొనసాగించాలని పోతిరెడ్డిపల్లి ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకుడు పంజాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో క్వారీ ముందు ధర్నా నిర్వహించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఇసుక వ్యాపారం సాగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రహదారి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# వృద్ధులకు అన్నదానం



**ఖమ్మం/ఆగస్టు 18( జర్నలిస్ట్ వార్త);**ఖమ్మం రూరల్ మండలం రామాలయం పరిధిలోని మన ఆశ్రయం వెల్ఫేర్ సొసైటీలో మంగళవారం వాసిరెడ్డి సౌమ్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఆమె తల్లి వాసిరెడ్డి హేమలత ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులు, మానసిక దివ్యాంగులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. తన కుమార్తె సౌమ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, దివ్యాంగులకు అన్నవితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు.ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు సౌమ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, అన్నదానం చేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



**తల్లాడ/ ఆగస్టు 18( జర్నలిస్ట్ వార్త)** అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎం.ప్రసాద్ అన్నారు. మంగళవారం తల్లాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై కోర్టును ఆశ్రయించిన వారే తిరిగి ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు జరుగుతోందన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేర్చేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్‌తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. అడ్డంకులు సృష్టిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి చింటు, కాంగ్రెస్ నాయకులు కోడూరు రాము, గొడుగునూరు శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరి అబ్రహం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతగట్టులో మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**హసన్‌పర్తి/ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామంలో మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) నూతన గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ, మండల కో-ఇన్‌చార్జి రాజారపు భిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నద్దునూరి సాగర్ మాదిగ, అధికార ప్రతినిధిగా నోముల సారయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా నద్దునూరి రాజు మాదిగ, ఉపాధ్యక్షుడిగా దామెర కొబాన్ మాదిగ, కోశాధికారిగా రాజారపు శరత్ మాదిగ, కార్యదర్శిగా నద్దునూరి అశోక్ మాదిగ, సహాయ కార్యదర్శిగా నద్దునూరి పవన్ మాదిగలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాజన సోషలిస్ట్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగాలి



**హసన్‌పర్తి/ ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):**బహుజనుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని విగ్రహ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ అన్నారు. పాపన్న స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ముచ్చర్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుమన్ గౌడ్ మాట్లాడుతూ.. సామాన్య కల్లుగీత కుటుంబంలో జన్మించిన పాపన్న తన కాలంలోనే సామాజిక, ఆర్థిక అసమానతలను ప్రశ్నించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహాయోధుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు చిర్ర నాగరాజు గౌడ్, చిర్ర సోమయ్య గౌడ్, చిర్ర రామన్న గౌడ్, రాపర్తి రాజేందర్ యాదవ్, మడూరి మనోహర్, చిర్ర సత్యం, సాంబయ్య, అరెల్లి సతీష్, మట్రాజు శ్రీధర్ యాదవ్, గోపగాని దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి వినియోగంపై అవగాహన.



**బయ్యారం/,ఆగస్టు 18.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలం దుబ్బగూడెం గ్రామంలో మద్రి నరసింహారావు రైతు మిరప నాట్లు వేయడానికి తన పొలంలో మల్చింగ్ షీట్లు పరిచి,బిందు సేద్యం ఏర్పాటు చేస్తున్న క్రమాన్ని బయ్యారం వ్యవసాయ అధికారి కే.రాజు మంగళవారం పరిశీలించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను ఎల్ నినో వల్ల కలగబోయే ప్రభావాన్ని రైతుకు వివరించినట్లు తెలిపారు.రైతు బావిలో నీటి లభ్యత గురించి కూడా అడిగి తెలుసుకుని,అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటిని సంరక్షించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతుకు అవగాహన కల్పించినట్లు ఏవో తెలిపారు.

# టీసీసీ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

## 22న ఖమ్మంలో 13వ వార్షికోత్సవం

### టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ సుదర్శనం



**తల్లాడ/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్(టీసీసీ) 13వ వార్షికోత్సవాన్ని ఈ నెల 22న ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించనున్నట్లు టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం తెలిపారు. మంగళవారం తల్లాడలో నిర్వహించిన టీసీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షికోత్సవానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఆహ్వానించినట్లు తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా కార్యక్రమానికి హాజరుకానున్నారని చెప్పారు. సమావేశంలో టీసీసీ భవిష్యత్ కార్యాచరణ, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.టీసీసీ ఇప్పటివరకు సాధించిన విజయాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు సుదర్శనం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి టీసీసీ బాధ్యులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివచ్చి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీసీసీ తల్లాడ మండల అధ్యక్షుడు ఖమ్మంపాటి ఇస్రాయేలు, జిల్లా నాయకుడు గుంటి బాబురావు, రాష్ట్ర నాయకుడు పూర్ణకంటి యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలపై రాజకీయ రగడ తగదు

## పండుగ నిర్వహణతో మున్సిపల్ పాలకవర్గానికి సంబంధం లేదు

### 5, 6వ వార్డుల కౌన్సిలర్లు శరత్‌యాదవ్, రమేష్





**కేసముద్రం/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బోనాల పండుగను రాజకీయాలకు వేదికగా మార్చడం తగదని 5, 6వ వార్డుల కౌన్సిలర్లు పాయిరాల శరత్‌యాదవ్, పురం రాజమణి రమేష్ అన్నారు. ఈ నెల 16న ఆయా వార్డుల్లో నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలకు మున్సిపల్ పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.
తమ సొంత నిధులతోనే బోనాల వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు సమిష్టిగా పాల్గొని బోనాలను వైభవంగా నిర్వహించుకున్నారని పేర్కొన్నారు.అయితే మున్సిపల్ చైర్మన్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బోనాల పండుగను రాజకీయ వివాదంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలకు సంబంధించిన పండుగలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికారు.
**పవిత్రతను కాపాడాలి:**ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడమే తమ ఉద్దేశమన్నారు. పవిత్రమైన పండుగ పేరుతో రాజకీయ వివాదాలు సృష్టించడం సరికాదని స్పష్టం చేశారు. పండుగల విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల మనోభావాలను గౌరవించాలని పాయిరాల శరత్‌యాదవ్, పురం రాజమణి రమేష్ కోరారు.

# పాపన్న పోరాటం.. నేతాజీ త్యాగం స్ఫూర్తిదాయకం




**కేసముద్రం/ ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** అన్యాయంపై తిరుగుబాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ యువతకు ఆదర్శప్రాయులని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలో మంగళవారం పాపన్న గౌడ్ జయంతి, నేతాజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం నాటి పాలకులను ఎదిరించిన ధీరుడని అన్నారు. అన్యాయాన్ని సహించొద్దు.. ఆత్మగౌరవాన్ని వదులుకోవద్దు అనే సందేశాన్ని ఆయన పోరాటం చాటిచెప్పిందన్నారు. పాపన్న ధైర్యసాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.
అలాగే నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన దేశభక్తి, త్యాగం యువతలో స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం

**అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు**

**విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**ప్రత్యేక అతిథిగా సినీ నటుడు సుమన్**





**అశ్వారావుపేట/ ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన పాపన్న గౌడ్ ధైర్యం, పట్టుదల, నిబద్ధతను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఎదురొడ్డి పోరాడిన ఆయన చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.పాపన్న గౌడ్ చరిత్ర ఒక వర్గానికే పరిమితం కాదని, ప్రజల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన పోరాట స్ఫూర్తిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.అశ్వారావుపేటలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు, యువతకు ఆయన చరిత్రను గుర్తుచేసేలా విగ్రహం నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన గౌడ సంఘం నాయకులను అభినందించారు.కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితో హక్కుల పోరాటం

**దళిత బహుజనుల వాటా సాధించే వరకు ఐక్య ఉద్యమం -మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెల్లి మల్లగౌడ్**



**జమ్మికుంట/ ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ దళిత, బహుజనుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెల్లి మల్లగౌడ్ తెలిపారు.
జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి 376వ జయంతి వేడుకలను మోకుదెబ్బ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లగౌడ్ మాట్లాడుతూ.. జనాభాలో అధిక శాతం ఉన్న దళిత, బహుజన వర్గాలకు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్య రంగాల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు.

**వాటా కోసం సమరశంఖం**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా పోరాడితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. "మేమెంత మంది.. మాకంత వాటా" అనే నినాదంతో హక్కుల సాధనకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సాక్షిగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం, సమాన అవకాశాలు దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.
పిడికెడు మంది ఆధిపత్యం కొనసాగకుండా సామాజిక న్యాయం కోసం భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని మల్లగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్, మాజీ వైస్ చైర్మన్ దేశిని కోటి, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, బొంగోని వీరన్న, దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు మారేపల్లి భిక్షపతి, నాగపురి రాజుగౌడ్, శ్రీపతి కృష్ణగౌడ్, ముక్కెర విజయ్, పొన్నం అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పెద్ది విగ్రహం తొలగింపు.. నర్సంపేటలో ఉద్రిక్తత

**బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం.. పలువురు నేతల హౌస్ అరెస్ట్ -ఎమ్మెల్యే దొంతి పుట్టినరోజు వేడుకల వేళ ఘటనపై దుమారం**







**నర్సంపేట/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):**నర్సంపేటలో అర్ధరాత్రి చోటుచేసుకున్న ఓ ఘటన రాజకీయ వేడిని రాజేసింది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని సోమవారం అర్ధరాత్రి తొలగించడంతో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. నర్సంపేట మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న ప్రైవేటు స్థలంలో ఇటీవల ఏర్పాటు చేసిన విగ్రహాన్ని అనుమతులు లేవన్న కారణంతో తొలగించినట్లు సమాచారం.విగ్రహం తొలగింపు విషయం తెలియగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమై నర్సంపేట పట్టణమంతా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలువురు బీఆర్ఎస్ నేతలను ముందస్తుగా గృహ నిర్బంధంలో ఉంచగా, మరికొందరిని ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిసింది.

**పుట్టినరోజు వేడుకల వేళ వివాదం**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుగుతున్న సమయంలోనే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు జరగడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

**మహోన్నత వ్యక్తిని అవమానించారు: స్వప్న**

పెద్ది సుదర్శన్‌రెడ్డి భార్య పెద్ది స్వప్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గోదావరి జలాలను పాకాల చెరువుకు తీసుకొచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేశారని పేర్కొన్నారు.భర్త మృతితో బీఆర్ఎస్ శ్రేణులు విషాదంలో ఉన్న సమయంలో విగ్రహాన్ని తొలగించడం బాధాకరమని అన్నారు. ఒక మహోన్నత వ్యక్తిని ఇలా అవమానించడం సరికాదని, ఇది కక్ష సాధింపు చర్యలా ఉందని ఆరోపించారు.అనుమతులు లేకుండానే విగ్రహం ఏర్పాటు చేయడంతోనే తొలగించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారం నర్సంపేట రాజకీయాల్లో మరింత వేడి పెంచింది.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రతిపక్షాలవి రాజకీయ ఉనికి కోసం విమర్శలే**



**తల్లాడ/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త);**అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎం.ప్రసాద్ అన్నారు. మంగళవారం తల్లాడలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేయాలని టీఆర్ఎస్ నాయకులే కోర్టును ఆశ్రయించి.ఇప్పుడు వాటిని కొనసాగించాలని ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.పేదలకు మెరుగైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్‌తోపాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధికి సహకరించకుండా రాజకీయ ఉనికి కోసం ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు అడ్డంకులు సృష్టిస్తే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సమావేశంలో మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి, మంగాపురం ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి చింటు, కాంగ్రెస్ నాయకులు కోడూరు రాము, గొడుగునూరు శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరి అబ్రహంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎదురెదురుగా బైక్‌లు ఢీ.. వ్యక్తి మృతి

**వైరా/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం సోమవారం గ్రామ సమీపంలో సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. కష్టాల గ్రామానికి చెందిన భాస్కర్ (45) అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
బుధవారం19 ఆగస్టు 2026

# ప్రచారం కాదు.. ప్రజలకు శాశ్వత పరిష్కారం కావాలి

**బురద నాట్లతో రోడ్డు బాగుపడదు.. ఫొటోలతో ప్రజల కష్టాలు తీరవు -ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్**

**ఎల్కతుర్తి/ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** ఎల్కతుర్తి మండలంలోని రహదారి సమస్యను అడ్డం పెట్టుకొని బీజేపీ నాయకులు చేస్తున్న బురద నాట్ల నిరసన ప్రజా సమస్య పరిష్కారం కోసం కాదని, రాజకీయ ప్రచారం కోసమేనని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ మండిపడ్డారు. బురదలో నాట్లు వేస్తే రోడ్డు బాగుపడదని.ఫొటోలు దిగితే ప్రజల కష్టాలు తీరవని ఘాటుగా వ్యాఖ్యానించారు.నేషనల్ హైవే పరిధిలో ఉన్న రహదారి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కొనసాగుతున్నారని గుర్తుచేశారు. రహదారి సమస్య పరిష్కారానికి ఎంపీ ఇప్పటివరకు ఎన్ని సార్లు కేంద్ర అధికారులను కలిశారు? ఎన్ని నిధులు తీసుకొచ్చారు? ఏం చర్యలు చేపట్టారో బీజేపీ నాయకులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.



**అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి**

ఎల్కతుర్తి అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేయడంతోపాటు టెండర్లు పూర్తి చేసి నిధులు మంజూరు చేయించారని చెప్పారు. ఎల్కతుర్తి సర్కిల్ జంక్షన్ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కేజీబీవీ పాఠశాలకు శంకుస్థాపనకే పరిమితం కాకుండా నిర్మాణం పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**మంత్రి చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం**

ఎన్‌హెచ్ రహదారి సమస్యపై మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, సంబంధిత అధికారులతోపాటు కాంట్రాక్టర్‌ను సమన్వయం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. ప్రభుత్వం పరిష్కారానికి చర్యలు చేపడుతున్న సమయంలో బీజేపీ నాయకులు బురదలో నాట్లు వేసి ఫొటోలు దిగడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న సామెతను బీజేపీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. ముందుగా కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని, ఎంపీని, ఎన్‌హెచ్ అధికారులను ప్రశ్నించి రహదారి పనులు జరిగేలా చూడాలని సూచించారు.



బురదలోకి దిగి నాట్లు వేయడం సులభమే కానీ.. నిధులు తీసుకురావడం, పనులు మంజూరు చేయించడం, టెండర్లు పూర్తి చేయించడం, పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షించడమే అసలైన ప్రజా నాయకత్వమన్నారు. ప్రజలకు కావాల్సింది బురదలో నాట్ల ఫొటోలు కాదని.. మంచి రోడ్డు, సురక్షిత ప్రయాణం, శాశ్వత పరిష్కారమని స్పష్టం చేశారు. ప్రచార రాజకీయాలు మానుకుని అభివృద్ధి చేసి చూపించాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ముప్పు శ్రీనివాస్ హెచ్చరించారు.

# కిట్స్ లైబ్రరీ అసిస్టెంట్‌కు బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు





**హసన్‌పర్తి/ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ లైబ్రరీ అసిస్టెంట్ డాక్టర్ ఎం. అరుణ్‌కుమార్‌కు ప్రతిష్ఠాత్మక మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ (ఎంఏఎల్ఏ) బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు2026 లభించింది.చెన్నైలోని కొట్టూరుపురం అన్నా శతజయంతి గ్రంథాలయంలో ఆగస్టు 16న డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ 134వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ గ్రంథాలయ నిపుణుల దినోత్సవ వేడుకల్లో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. గ్రంథాలయ, సమాచార విజ్ఞాన రంగంలో విశేష సేవలు, అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా అరుణ్‌కుమార్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.మద్రాస్ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎస్. ఆర్మ్‌స్ట్రాంగ్, ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం. దొరస్వామి చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో గ్రంథాలయ, సమాచార విజ్ఞాన రంగంలో అందించిన వృత్తిపరమైన సేవలను కూడా అవార్డు కమిటీ గుర్తించినట్లు తెలిపారు.అరుణ్‌కుమార్‌కు అవార్డు లభించడంపై కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు పాపన్న గౌడ్

**తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు**



**తల్లాడ/ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) అన్నారు. పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రింగ్‌రోడ్డు సెంటర్‌లో పాపన్న గౌడ్ చిత్రపటానికి పెరిక నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షుడు గుండ్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మొక్కా తిరుపతిరావు, సమ్మె రామకృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యం, రావుల గోపి గౌడ్, బొడ్డు నాగేశ్వరరావు, మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, నాసగోని సురేష్, మొక్క కృష్ణ, రాము, మల్లయ్య, పెరిక అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి.. షాదీ ముబారక్ కొనసాగించాలి

**పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన పథకాలను నిలిపివేస్తే ఊరుకోం సండ్ర**







**సత్తుపల్లి/ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లిలో భారీ నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నేతృత్వంలో పార్టీ శ్రేణులు, మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పేద కుటుంబాల కష్టాలను గుర్తించిన అప్పటి సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తొలుత రూ.50 వేలతో ప్రారంభించి ఆర్థిక సాయాన్ని రూ.1,00,116కు పెంచి వేలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకాలను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం లబ్ధిదారులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**తులం బంగారం ఏమైంది?**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణలక్ష్మి కింద ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని సండ్ర గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా ఆ హామీపై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన అనేక హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**రైతు బీమాపై నిర్లక్ష్యం వద్దు**

రైతులకు భరోసాగా నిలిచిన రైతు బీమాపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని సండ్ర కోరారు. ప్రీమియాన్ని సకాలంలో చెల్లించి రైతు కుటుంబాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు, రైతులు, మహిళలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సాయం వెంటనే అందించాలని సండ్ర డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఐదు మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన మరింత పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్.

**-సూరం సుధాకర్ రెడ్డి.**



**బయ్యారం,ఆగస్టు 18.(జర్నలిస్ట్ వార్త)**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, త్యాగనిరతిని నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింపజేయాలని కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి దేశ స్వాతంత్ర్యం కోసం తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.ఆయన దేశభక్తి,పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# ధర్మసాగర్ నక్కల తూముకు మోక్షం దక్కేనా?

**కడియం శ్రీహరి పరిశీలనతో రైతుల్లో కొత్త ఆశలు**

**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరోఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ధర్మసాగర్ ప్రాంత రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ధర్మసాగర్ రిజర్వాయర్‌కు గతంలో నిర్మించిన నక్కల తూము ద్వారా సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం నక్కల తూమును పరిశీలించనుండటంతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది.

**రైతుల కల నెరవేరేనా?**

నక్కల తూము ద్వారా ధర్మసాగర్ ప్రాంతంలోని పలు గ్రామాల రైతులకు సాగునీరు అందేది. అయితే కొంతకాలంగా నీటి విడుదల నిలిచిపోవడంతో సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తూము పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడితే సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు.



నక్కల తూము



ధర్మసాగర్ రిజర్వాయర్

కడియం శ్రీహరి పర్యటనతో నక్కల తూము దశ, దిశ మారి తమ పొలాలకు నీరు అందుతుందన్న నమ్మకాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

**కడియంపైనే నమ్మకం**

ధర్మసాగర్ ప్రాంత రైతుల సాగునీటి సమస్యపై కడియం శ్రీహరి ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. నక్కల తూమును పునరుద్ధరించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తే సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఎమ్మెల్యే పర్యటనతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తమ ఏళ్లనాటి సాగునీటి కల సాకారమవుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బయ్యారంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు.

**-సర్పంచ్ శాంతి కిషన్ నాయక్.**



**బయ్యారం/,ఆగస్టు 18.(జర్నలిస్ట్ వార్త)**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ బజార్,వెంకట్రామ్ పురం రోడ్డులోని కందునూరి యశోద ఇంటి వరకు సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ ప్రత్యేక చొరవతో ఏఈ రఫీఉద్దీన్ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ స్తంభాలు వేశారు.బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని విధులలో విద్యుత్ స్తంబాలు లేకపోవటంతో కాలనీలు చీకట్లో ఇబ్బందిలను చూసి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.బయ్యారం గ్రామపంచాయతీలోని అవసరం వున్న ప్రతిచోట స్తంబాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని సర్పంచ్ శాంతి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,పులి మల్లయ్య,ఆకునూరి సూర్యనారాయణ,సురేష్,తుపాకుల సతీష్,కందునూరి యశోద,రావుల ఐలయ్య, లైన్ మెన్ సలీం,విద్యుత్ సిబ్బంది సురేష్,గ్రామపంచాయతీ సిబ్బంది ఐలయ్య,లతీప్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సర్దార్ సర్వాయి పాపన్న తత్వవేత్త.. గెరిల్లా యోధుడు: గౌడ సంఘం నాయకులు**

**ఎల్కతుర్తి/ఆగస్టు 18 (జర్నలిస్ వార్త):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పాపన్న గౌడ్ తత్వవేత్తగా, గెరిల్లా యోధుడిగా బహుజనుల కోసం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేసి, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో యాదగిరి గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, బావుపేట గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, బుర్ర వీరస్వామి, జనగాని సురేష్ గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, సంఘం డైరెక్టర్లు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.దామెర మండలంలోని దామెర గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాటి శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షుడు రవి గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఉమ్మగోని ప్రభాకర్ గౌడ్, చిర సుధాకర్ గౌడ్, మంద రమేష్ గౌడ్, బక్క రాజు గౌడ్, తండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గంధంపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.





**బయ్యారం,ఆగస్టు 18.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండల కొత్తపేట గ్రామపంచాయతిలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,గౌడ సంఘ ప్రతినిధులు పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను,సమాజం కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ బడుగు,బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, సమాజం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాంపూర్‌లో దారుణ హత్య

## గొంతు కోసి వ్యక్తి హతం.. పథకం ప్రకారమే చంపారని ఫిర్యాదు

**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా కాజీపేట మండలం ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపూర్‌లో దారుణ హత్య చోటుచేసుకుంది. చిలుపూరు గ్రామానికి చెందిన పోలు వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న (45) మంగళవారం తెల్లవారుజామున రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు. మడేలయ్య గుడి సమీపంలోని మత్తడి వద్ద కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు, బంధువులు తెలిపారు. ఈ ఘటనతో రాంపూర్‌లో కలకలం రేగింది.

**పాత కక్షలే కారణమా?**
పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. వెంకన్న చిన్న కుమార్తెకు సుమారు నాలుగేళ్ల క్రితం ఇంటి సమీపంలోని అంబటి వినయ్‌తో ప్రేమ వివాహం జరిగింది. కొంతకాలం తర్వాత వారిద్దరూ విడాకులు తీసుకున్నారు. ఈ వ్యవహారంలో వినయ్ తండ్రి అంబటి పరమేశ్వర్‌తో వెంకన్నకు గతంలో గొడవలు జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పట్లో పరమేశ్వర్ బ్లేడుతో వెంకన్న గొంతు కోసేందుకు ప్రయత్నించగా పెద్దమనుషులు అడ్డుకున్నట్లు చెప్పారు.



**రాత్రి ఇంటి నుంచి తీసుకెళ్లి.**
సోమవారం రాత్రి 7.45 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి వెంకన్న భోజనం చేస్తుండగా పల్లెకు చెందిన దామర సంపత్ ఇంటికి వచ్చాడు. పరమేశ్వర్‌తో ఉన్న గొడవ గురించి మాట్లాడాలని చెప్పి వెంకన్నను వెంట తీసుకెళ్లినట్లు భార్య రాజమణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాత్రి 11.30 గంటలైనా వెంకన్న ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సంపత్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. గ్రామపంచాయతీ వద్ద వెంకన్నను దింపేసినట్లు సంపత్ చెప్పినప్పటికీ అక్కడికి వెళ్లి చూడగా ఇద్దరూ కనిపించలేదు. అనంతరం సంపత్ ఫోన్ స్విచ్ఛాఫ్ అయిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఉదయం ఫోన్‌తో వెలుగులోకి**
మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో రాంపూర్‌కు చెందిన చిలుముల వెంకటస్వామి గ్రామస్తులకు ఫోన్ చేసి మడేలయ్య గుడి సమీపంలో వెంకన్నను అంబటి పరమేశ్వర్ కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు తెలిపినట్లు బంధువులు చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోగా వెంకన్న రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు.

**కేసు నమోదు దర్యాప్తు షురూ**
తన భర్తను ముందస్తు పథకం ప్రకారం అంబటి పరమేశ్వర్, సంపత్ కలిసి ఇంటి నుంచి తీసుకెళ్లి హత్య చేశారని రాజమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు దారితీసిన కారణాలు, నిందితుల పాత్ర, ఘటనకు ముందు జరిగిన పరిణామాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఘటనతో రాంపూర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్ సభను జయప్రదం చేయాలి

## అసమానతలు లేని సమాజమే లక్ష్యం బిర్రు మహేందర్ మాదిగ






**చౌటుప్పల్/ ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):** సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్‌ఎంఎస్‌పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్‌ఎంఎస్‌పీ మండల కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. మండల ఇన్‌చార్జి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మహేందర్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలన్నారు. మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 33 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా జరిగే జాతీయ మహాసభకు చౌటుప్పల్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**
సమావేశంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధిగా బోయ నిరంజన్ మాదిగ, టౌన్ అధ్యక్షుడిగా దోనకొండ కిరణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఉపేందర్ మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడిగా ముత్యాల గణేష్ మాదిగ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు మహేందర్ మాదిగ నియామక పత్రాలు అందజేసి అభినందించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేయాలని సూచించారు.
కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, ఉదరి నరసింహ, ఉదరి వెంకటేష్ మహాజన్, కట్టెల లింగస్వామి, ఉదరి శ్యాంసుందర్, ఆరుట్ల లింగస్వామి, బోదుల లింగస్వామి, సుక్క కృష్ణ, ఎర్ర శంకర్, కుంటి గణేష్, ఉదరి రమేష్, దళిత రత్న అవార్డు గ్రహీత ఉదరి నరసింహ, బోయ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి ఏం చేశారో చెప్పాలి

## కాంగ్రెస్ నేతల డిమాండ్



**వర్ధన్నపేట/ ఆగస్టు 18 (జర్నలిస్ట్ వార్త):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలంగాణ ఉద్యమంతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడారు.కట్రియాలలో నిర్మించిన డీ-ఫ్లోరైడ్ ప్రాజెక్టుతో ప్రజలకు ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్న సమయంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో వారు అప్పుల పాలయ్యారని విమర్శించారు. ప్రస్తుతం రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ యాత్రలు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో దయాకర్‌రావు పాత్ర ఏమిటో కూడా బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రూ.2.20 లక్షలతో స్టేజి నిర్మాణం



**రాయపర్తి/ ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త);**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులు తమవంతు సహకారం అందిస్తున్నారు. మండలంలోని పెరికేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు స్టేజి లేకపోవడంతో గ్రామానికి చెందిన రావిపాటి పెద్దబ్బాయి కుమారుడు వేణు స్పందించారు. అమెరికాలో ఉద్యోగరీత్యా స్థిరపడిన ఆయన రూ.2.20 లక్షల సొంత నిధులతో పాఠశాల ఆవరణలో స్టేజిని నిర్మించారు.భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని వేణు తెలిపారు. ఆయన సేవలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల సాయిలు, ఉపసర్పంచి రమేష్, ప్రధానోపాధ్యాయుడు మిత్తింటి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# హైదరాబాద్‌లో కల్తీ నెయ్యి హెచ్ ఫాస్ట్ దాడులు..

## హైదరాబాద్‌లో భారీ ఆపరేషన్ -130 తయారీ కేంద్రాల్లో తనిఖీలు

## 36 టన్నుల కల్తీ నెయ్యి సీజ్.! -కల్తీ నెయ్యి అమ్మితే కఠిన చర్యలు తప్పవు సీపీ సజ్జనార్..

**హైదరాబాద్,ఆగస్టు 18: ఆగస్టు 18(జర్నలిస్ట్ వార్త):**
భాగ్యనగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ నెయ్యి తయారీ, విక్రయ ముఠాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యి పేరుతో మార్కెట్‌లో యథేచ్ఛగా సాగుతున్న భారీ కల్తీ దందాను అధికారులు బహిర్గతం చేశారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా సాగిన ఈ విస్తృత దాడుల్లో ఏకంగా 36 టన్నుల అపరిశుభ్ర,కల్తీ నెయ్యితో పాటు, దాని తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ప్రమాదకర రసాయనాలను సీజ్ చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు.




**130 స్థావరాలపై దాడులు..**
విశ్వసనీయ సమాచారం, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వేలెన్స్ టీమ్' (హెచ్-ఫాస్ట్), ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు సంయుక్తంగా ఈ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. నగరవ్యాప్తంగా ఉన్న 39 నెయ్యి తయారీ యూనిట్లు,91 విక్రయ కేంద్రాలతో కలిపి మొత్తం 130 ప్రాంగణాల్లో అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ స్పష్టం చేశారు. తనిఖీల సమయంలో అధికారులకు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాసిరకం పదార్థాలు, శరీరానికి తీవ్ర హాని కలిగించే అనుమతి లేని రసాయనాలను క్రమబద్ధంగా కలిపి కృత్రిమ నెయ్యిని తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ దాడుల్లో భాగంగా 36 టన్నుల కల్తీ నెయ్యి,మీగడ (ముడి సరుకు), పామాయిల్, వనస్పతి, కృత్రిమ నెయ్యి సువాసనలు తెచ్చే రసాయనాలు, స్టార్చ్,ఇతర కెమికల్ అడిటివ్స్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు జప్తు చేశాయి.ఘటన స్థలంలోనే ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు ల్యాబ్ పరీక్షల కోసం నమూనాలను సేకరించారు.
"కల్తీ మిశ్రమాన్ని '100% ప్యూర్ దేశీ నెయ్యి'అనే ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో సాధారణ ప్రజలకు విక్రయిస్తున్నారు. ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తుంది,"అని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు.అసలైన నెయ్యి రుచి, సువాసన, రంగును కృత్రిమంగా రప్పించడానికి కొందరు తయారీదారులు పామాయిల్, వనస్పతి,స్కిమ్డ్ మిల్క్ పౌడర్, స్టార్చ్, కెమికల్ ఫ్లేవర్లను వాడుతున్నారని సీపీ సజ్జనార్ వివరించారు. చివరికి కొన్ని ఉత్పత్తుల్లో అసలు పాలకు సంబంధించిన ఏ ఒక్క పదార్థం కూడా లేకపోవడం గమనార్హం.

**బాధ్యతారాహిత్యంగా ప్యాకింగ్, విక్రయాలు..**
ఈ కల్తీ ఉత్పత్తులను పారదర్శక కవర్లలో ప్యాక్ చేసి "100% స్వచ్ఛమైన నెయ్యి", "ప్రీమియం నెయ్యి", "ఫార్మ్ ఫ్రెష్ నెయ్యి", "నేచురల్ నెయ్యి" అనే పేర్లతో మార్కెట్‌లో విక్రయిస్తున్నారని టాస్క్‌ఫోర్స్ డిసిపి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.ఈ ప్యాకెట్లపై కనీస నిబంధనలైన బ్యాచ్ నంబర్, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ వివరాలు, తయారీ మరియు గడువు ముగిసే తేదీలు, క్వాలిటీ సర్టిఫికేట్ వంటివి ఏవీ ముద్రించలేదని ఆయన వెల్లడించారు. కల్తీ శాతాన్ని బట్టి (10 శాతం నుంచి 40 శాతం వరకు) ఈ నకిలీ నెయ్యిని వేర్వేరు వ్యాపారాలకు మళ్లించేవారని దర్యాప్తులో తేలింది.తక్కువ కల్తీ ఉన్నదాన్ని హోటళ్లు,టిఫిన్ సెంటర్లు,స్వీట్ షాపులు, ఆయుర్వేద దుకాణాలకు సరఫరా చేస్తుండగా, తీవ్రంగా కల్తీ చేసిన నెయ్యిని పూజల కోసం వాడే నెయ్యిగా మార్కెట్‌లోకి వదిలారు.ఈ తయారీకి కావాల్సిన పాల మీగడను మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి తెప్పించుకునేవారని పోలీసులు తెలిపారు. చవకైన ప్రత్యామ్నాయ పదార్థాలతో అతి తక్కువ ఖర్చుతో ఈ నకిలీ నెయ్యిని తయారు చేసి, మార్కెట్‌లో అసలైన నెయ్యి ధరలకు అమ్మి అక్రమార్కులు భారీగా లాభాలు గడించారని పోలీసులు పేర్కొన్నారు.ఈ కల్తీ నెయ్యిని కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా, పొరుగు రాష్ట్రాలకు కూడా సరఫరా చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై కేసులు నమోదు చేసే ప్రక్రియ వేగంగా జరుగుతోందని సీపీ సజ్జనార్ వివరించారు.

**కల్తీ ఆహారపదార్థాలతో ప్రజారోగ్యానికి గండి**
ఆహార పదార్థాలను విచ్చలవిడిగా కల్తీ చేస్తూ కొంతమంది అక్రమార్కులు సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో కల్తీ రాయుళ్లపై హెచ్‌ఫాస్ట్ కొరడా ఝులిపించింది. ఇటీవల ఫుడ్‌సేఫ్టీ అధికారులు పలు హోటళ్లలో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశుభ్రత లేని ఆహారపదార్థాలు,బొద్దింకలు లాంటివి దర్శనమిచ్చాయి.